
www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 16 జూన్ 2024

5

తిరుపతి



17 నుంచి శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు జూన్ 17 నుంచి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు అమ్మవారు పద్మసరోవరంలో తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ ఉత్సవాల్లో శ్రీ అలమేలు మంగమ్మ పద్మసరోవర తీరంలో పాంచరాత్ర ఆగమపూజలు అందుకుని భక్తులను అనుగ్రహిస్తారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యేష్ఠశుద్ధ ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు రమణీయంగా తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజు ఆలయ మాడ వీధుల్లో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తారు. తెప్పోత్సవాల కారణంగా అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, జూన్ 21న లక్ష్మీ పూజను రద్దు చేశారు.

రాజీవ్‌నగర్‌లో అవినీతి ప్రక్షాళన

- **రహదారి ఆక్రమణలపై తొలి దెబ్బ**
- **దొంగే దొంగన్న రీతిగా 'రెవెన్యూ'**

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అవినీతి ప్రక్షాళనకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నడుం కట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అవినీతిపై కొరడా జులుపించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా రాజీవ్ నగర్‌లో రహదారి ఆక్రమణలపై మొదటి దెబ్బ వేశారు. ఎమ్మెల్యే ఆదేశాల వరకు శనివారం రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా రాజీవ్ నగర్ రహదారి ఆక్రమణలపై దష్టి సారించింది. ఆర్డీవో రవిశంకర్ రెడ్డి నేతత్వంలో రెవెన్యూ యంత్రాంగం జేసీబీల సాయంతో రాజీవ్ నగర్‌లోని శ్రీకాళహస్తి- పిచ్చాటూరు రహదారి వెంబడి అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు పూనుకున్నారు. మూడు పునాదులను ధ్వంసం చేసిన అనంతరం అక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఈ స్థలాలపై తమకు పూర్తి హక్కులు ఉన్నాయనీ, రెవెన్యూ అధికారులు పట్టాలు, అనుభవ పత్రాలను ఇచ్చారని ఆ వ్యక్తులు అక్రమణలను తొలగించడానికి వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. తమకు అన్ని హక్కులు ఉన్నాయి కనకే విద్యుత్ శాఖ అధికారులు కరెంటు మీటర్లు, విద్యుత్ సర్వీసులు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ స్థలాలను తాము లక్షలు పోసి కొన్నామనీ, లక్షలు పెట్టి నిర్మాణాలు చేశామంటూ వాపోయారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఎలా తొలగిస్తారంటూ వాగ్వాదానికి దిగారు. దీంతో రాజీవ్ నగర్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజీవ్ నగర్ రహదారి వెంబడి దుకాణ నిర్మాణాలు చేపట్టిన ఓ వ్యక్తి అయితే



రాజీవ్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపు

గదిలోపల తాళం పెట్టుకుని తన దుకాణాన్ని ధ్వంసం చేయకుండా అడ్డుకోవడం గమనార్హం. దీంతో రెవెన్యూ యంత్రాంగం చేసేదేమీ లేక మీ వద్ద ఉన్న ఆధారాలు ఏంటో ఆర్డీవో కార్యాలయానికి తీసుకొచ్చి చూపాలని చెప్పి వెనక్కి వెళ్లారు. అయితే సాయంత్రం తిరిగొచ్చి 80 శాతం ఆక్రమణలను కూల్చేయడం గమనార్హం.

దొంగే దొంగన్న రీతిగా 'రెవెన్యూ'

దొంగలు పడ్డ ఆర్నెళ్లకు అవేవో మొరిగినట్టు..దొంగే దొంగ అన్న రీతిగా రాజీవ్ నగర్ రహదారి ఆక్రమణల పై రెవెన్యూ అధికారుల తీరు ఉందన్న విమర్శలు వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో గడిచిన రెండేళ్లుగా రాజీవ్ నగర్ లో ఎన్నో అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగాయి. ఆక్రమణలు జరిగిపోయాయి. ఎన్నో వివాదాలు, గొడవలు, దాడులు, ప్రతిదాడులు జరిగాయి. అయితే ఇవేవీ తమకు తెలియదనీ, తమ వరకు రాలేదనీ, మాకు సమాచారం లేదనీ, తమకు సంబంధం లేదని రెవెన్యూ అధికారులు తామరాకుపై నీటి బొట్టులా వ్యవహరించారు. ప్రభుత్వం మారడంతోనే అక్రమ నిర్మాణాలంటూ కేకలు పెడుతున్నారు. రోడ్డు పొరంబోకు, కాల్వ పొరంబోకు అంటూ పొలికేకలు పెడుతున్నారు. గత మూడేళ్లుగా ఎంతోమంది ఫిర్యాదులు చేసినా ఏ మాత్రం పట్టించుకోలేదు. శ్రీకాళహస్తి పట్టణానికి సంబంధించిన రాజీవ్ నగర్ కథ ఇది. గత ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని స్థానిక నాయకులు, కార్యకర్తలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న విమర్శలు ఉన్నాయి. ఇవన్నీ అధికారుల అండతో జరిగాయనేది బహిరంగ రహస్యం. ప్రభుత్వ స్థలాలను అనధికారికంగా అమ్మకాలు చేశారు. కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. పనిలో పనిగా పేదవారి స్థలాలపై కూడా కన్నేశారు. బాధితులు చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. వైసిపి ప్రభుత్వం పోయి టిడిపి ప్రభుత్వం రావడంతో అధికారులకు చట్టాలు, నిబంధనలు వెంటనే గుర్తుకు వచ్చేసాయి. ఆర్డీవో స్థాయి అధికారి కూడా ఇక్కడే ఉన్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు తహశీల్దార్లు, డీటీలు, ఆర్ ఐలు, వీఎర్వోలు అందరూ ఉన్నా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. పేదల బాధలను వినే ఓపిక, తీరిక కూడా వారికి లేకుండా పోయింది. ఎన్నికల సమయంలో విచ్చల విడిగా పట్టాల అమ్మకాలు జరిగాయి. స్థలాలను ఆక్రమించారు. ఎన్నికల సమయంలో పట్టాలిచ్చిన అధికారులెవరు...? పట్టాలపై ఏ అధికారి సంతకాలున్నాయి...? నిజమైనవా..? నకిలీవా...? అన్న సంగతి ఇప్పుడైనా తెలుస్తారా..?లేదా..? చూడాలి మరి.



ఎంఎల్ఏ ఇంటికి కార్పొరేషన్ ఉద్యోగుల క్యూ

ఆర్ఐ పోస్టుల పైరవీలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టుల కోసం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇంటికి రెవెన్యూ ఉద్యోగులు పరుగులు తీస్తున్నారు. నగరపాలక సంస్థలో 50 డివిజన్లకు గాను తొమ్మిది రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పోస్టులు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం రావడంతో కొంతమంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను ఇతర సెక్షన్లకు బదిలీ చేసి అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వారితో నింపనున్నారు. వారం రోజుల నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు ఇటు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అటు టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నరసింహ యాదవ్, రాష్ట్ర నాయకులు మబ్బు దేవనారాయణరెడ్డి , అన్నా రామచంద్ర యాదవ్ , ఎన్ వి ప్రసాద్, వూకా విజయ్ కుమార్, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకష్ణ రెడ్డి, జనసేన చిత్తూరు జిల్లా ఉమ్మడి అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ ఇళ్లకు పరుగులు తీస్తున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక సామాజిక వర్గానికి ఎక్కువగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల పోస్టులు ఇచ్చారు. దీంతోపాటు మరికొందరిని కులాల వారీగా రెవిన్యూ పోస్టులు ఇచ్చారు. అయితే ఇందులో కొంతమంది అదే పోస్టులో కొనసాగేందుకు రాజకీయ నాయకుల వద్ద ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉండే ఉద్యోగులను ప్రక్షాళన చేస్తారని ప్రచారం జరుగుతుంది. అందులో భాగంగా ప్రతిరోజూ కొంతమంది మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులు నేతల ఇంటికి వెళ్లి హామీలు తీసుకుంటున్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పోస్ట్ తమకే ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అయితే కొంతమంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు హామీలు ఇవ్వగా మరి కొందరికి నేతలు హామీలు ఇవ్వకపోవడంతో మంత్రుల చేత వారి పలుకుబడితో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పోస్ట్ దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా తిరుపతిలో కాపు సామాజిక వర్గానికి చెందిన వారు రెవెన్యూ ఇన్స్పెక్టర్ల పోస్టుల కోసం ఎక్కువమంది ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇటు జనసేన అటు టిడిపి నేతలు వారికి కావాల్సిన వారి పేర్లను రెవిన్యూ ఇన్స్పెక్టర్ల పోస్టు కోసం కొన్ని పేర్లను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఎవరెవరికి ఇస్తారనేది జనసేన, టిడిపి నేతలు కలిసి కూర్చుని ప్రతిపాదన చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

ఇతర శాఖల ఉద్యోగులూ అదే బాట..తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఇంజనీరింగ్ విభాగంలో టౌన్ ప్లానింగ్, మెప్మా విభాగాల్లోనూ బదిలీలు ఉంటాయని చర్చ నడుస్తోంది. ఆయా శాఖలకు చెందిన ఉద్యోగులు కూడా వారి ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీంతోపాటు కమిషనర్ ఐఏఎస్ క్యాడర్, అడిషనల్, డిప్యూటీ కమిషనర్లు కూడా అధికార పార్టీకి అనుకూలంగా ఉండే వ్యక్తుల్ని నియమించే అవకాశం ఉన్నట్టు నగరంలో ప్రచారం జరుగుతోంది.

పెద్దిరెడ్డికి పరాభవం

- 'గోబ్యాక్' అంటూ నినాదాలు
- వెనుదిరిగిన మాజీమంత్రి
- పుంగనూరులో ఉద్రిక్తత



పుంగనూరులో 'పెద్దిరెడ్డి గో బ్యాక్' అంటూ నిరసన

ప్రజాశక్తి - పుంగనూరు (చిత్తూరు జిల్లా)

'ఓడలు బండ్లవుతాయి... బండ్లు ఓడలవుతాయి..' ఒకప్పుడు అధికార దర్పంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతిపక్షంపై ఉక్కుపాదం మోపారు. అప్పట్లో ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడిని కుప్పంలోనూ, పుంగనూరులోనూ అడుగు పెట్టనీయకుండా తీవ్రంగా అడ్డుకున్నారు. ఇపుడు అదే పరిస్థితి పెద్దిరెడ్డికి ఎదురయ్యింది. ఓ రకంగా పెద్ద పరాభవాన్నే మాజీ మంత్రి చవి చూశారు. చంద్రబాబునే కాదు, రామచంద్ర యాదవ్ కార్యక్రమాలనూ అనేకమార్లు అడ్డుకుని విధ్వంసం సృష్టించారు. తాజాగా పెద్దిరెడ్డి ఊళ్లో ఎన్నికల ప్రచారం చేయడానికి వీల్లేదని అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. ప్రస్తుతం అదే పరిస్థితి పెద్దిరెడ్డికి ఎదురయ్యింది. పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అడుగు పెట్టనీయబోమంటూ టిడిపి శ్రేణులు 'పెద్దిరెడ్డి గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు.

'మాజీ మంత్రి, స్థానిక ఎంఎల్ఏ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గో బ్యాక్' అంటూ టిడిపి నాయకులు నినాదాలతో హోరెత్తించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. జడ్‌పి గెస్ట్‌హౌస్‌లో ఎంఎల్ఏ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసిపి నాయకులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారని వాట్సాప్ గ్రూపుల్లో వచ్చింది. విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు కార్యక్రమాన్ని అడ్డుకుంటామని, పుంగనూరులో పెద్దిరెడ్డిని అడుగు పెట్టనీయబోమని పెద్దఎత్తున అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. పెద్దిరెడ్డి గో బ్యాక్, పెద్దిరెడ్డి ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేయాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, టిడిపి రూరల్ అధ్యక్షుడు మాధవరెడ్డిలు మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు నాయుడును రానీకుండా అడ్డుకున్నారని, ఇప్పుడు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని, పెద్దిరెడ్డిని పుంగనూరు నియోజకవర్గంలో తిరగనీయబోమని హెచ్చరించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన దౌర్జన్యాలు, రౌడీయిజం పెద్దిరెడ్డి రాజ్యాంగం మాత్రమే పుంగనూరు నియోజకవర్గంలో నడిచిందని, ఇప్పుడు వాటికి కాలం చెల్లిందన్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయబోమని, అడుగడుగునా అడ్డుకుంటామన్నారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మాజీ ముడా చైర్మన్ యన్. వెంకట్ రెడ్డి యాదవ్ ఇంటిపై తెదేపా నాయకులు రాళ్ల దాడి చేశారు. వారి ఇంటిలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.వి.రెడ్డి, పోలీస్ గిరి, చిన్న మోహన్ నాయుడు, మాజీ కౌన్సిలర్ దేశాల ప్రకాష్, కుమార్, స్వామి, సుబ్రహ్మణ్యం రాజు, మాజీ ఎంపీటీసీ గంగులప్ప తదితరులు పాల్గొన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్షా సమావేశానికి రాకుండానే, బోయకొండ గంగమ్మను దర్శించుకుని వెనుదిరిగినట్లు సమాచారం.

కక్షసాధింపు చర్యలు : వెంకట్‌రెడ్డి యాదవ్

పుంగనూరులో ప్రజాస్వామ్యం ఉందా? లేక రాక్షస పాలన కొనసాగుతుందా, కక్ష సాధింపు చర్యలు ఏమైనా చేస్తున్నారా? అని మాజీ ముడా చైర్మన్ వెంకట్‌రెడ్డి యాదవ్ ప్రశ్నించారు. తన ఇంటిపై రాళ్ల దాడి చేయడాన్ని ఖండించారు. మీడియాతో మాట్లాడుతూ స్టేషన్ ఎదుటనే ఇలాంటి దాడులు చేస్తుంటే పట్టణంలో ఎలాంటి దాడులు చేస్తారో ప్రజలే ఆలోచించాలన్నారు. న్యాయవాదులైన నవీన్‌కుమార్, రమణ యాదవ్‌లు టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టి తమపై ఉసిగొల్పారని ఆరోపించారు. దాడిచేసిన వారిని పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

తరతరాలకు దార్శనికుడు శ్రీశ్రీ

ప్రజాశక్తి - తిరుపతి సిటి, యంత్రాంగం

'తరతరాల దార్శనికుడు, అభ్యుదయ కవితా పతాక శ్రీశ్రీ' అని వక్తలు ఉద్ఘాటించారు. వేమనవిజ్ఞానకేంద్రం, ఈతరం కవితాకవితా వేదిక ఆద్వర్యంలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ శ్రీ కవిత్వం ఈ సమాజాన్ని ముందుకు నడిపించే ఇంధనమన్నారు. ప్రధానవక్త గరికపాటిరమేష్ బాబు మాట్లాడుతూ మార్క్సిజం చదవని మార్క్సిస్టు అని కొనియాడారు. ముఖ్యఅతిథి టెంకాయల దామోదరం మాట్లాడుతూ శ్రీశ్రీ కవిత్వాన్ని నేటితరానికి తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్లారపు నాగార్జున, భూమన్ , సాకం నాగరాజు, తమటం రామచంద్రారెడ్డి , ఆకుల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగలో..ఆధునిక తెలుగు సాహిత్యానికి కొత్త జవసత్వాలను కల్పించి, కష్టజీవుల కన్నీటి గాథలతో భూకంపాలు సృష్టించిన కవి శ్రీశ్రీ అని ప్రధానోపాధ్యాయులు రూపేష్‌కుమార్ అన్నారు. శనివారం శ్రీశ్రీ వర్ధంతి పురస్కరించుకురుని మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో ప్రార్ధనా సమావేశంలో శ్రీశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు యువశ్రీ మురళి, ఉపాధ్యాయులు నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, వేణుగోపాల్ లక్ష్మయ్య, మాధవీలత, జగన్నాధం, దాసు, మురళిప్రసాద్ పాల్గొన్నారు.



తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో..

ఏర్పేడులో... శ్రామిక, కార్మిక, అణగారిన వర్గ పక్షపాతి శ్రీశ్రీ అని పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అమరేశ్వరరెడ్డి సందేశమిచ్చారు. శ్రీశ్రీ ప్రతి కవితా ఆధునిక సమాజానికి దర్పణం అన్నారు. తెలుగు లెక్చరర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, సీనియర్ లెక్చరర్ ఉమ, డాక్టర్ జలగం రామాంజులు, రాఘవరెడ్డి, వెంకట సురేష్, సువర్ణ పాల్గొన్నారు.

తిరుపతి రాములవారి దక్షిణ మాడవీధిలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గూండాల గోపినాథ్‌రెడ్డి, చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు శ్రీశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తిరుపతి విశ్వం టాలెంట్ స్కూల్లో శ్రీశ్రీ కళావేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులు అరవ జయపాల్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా కొల్లి రమావతి, విశిష్ట అతిథులుగా స్కూల్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ్మ నాయుడు హాజరై ప్రసంగించారు. శ్రీశ్రీ పేరు వింటే తెలుగు సాహిత్యం పులకించిపోతుందన్నారు.



లేబర్ జాయింట్ కమిషనర్‌కు సత్కారం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి మార్బుల్స్ గ్రానైట్స్ టైం సెట్టర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా శనివారం తిరుపతి ఎంఆర్ పల్లి లో ఉన్నటువంటి కార్మిక శాఖ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బాలు నాయక్‌ను సిఐటియు నేతలు మార్బుల్స్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్మిక సమస్యల పైన కార్మికులకు పని దగ్గర ఎదురయ్యేటటువంటి ఈఎస్ఐ, పిఎఫ్, లేదా అదనపు పని భారం వంటి సమస్య ఎదురైనప్పుడు కార్మికులు లేబర్ ఆఫీసర్ను సంప్రదిస్తే వెంటనే స్పందించి న్యాయం చేస్తున్నారన్నారు. ప్రమాదవశాత్తు కార్మికుడు ఏదైనా ప్రమాదానికి గురైతే తక్షణమే కార్మికుడికి రావాల్సినటువంటి సంక్షేమాన్ని క్లైమ్ చేసి ఇవ్వాలని, 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు టి సుబ్రమణ్యం, కె వేణుగోపాల్, పి మునిరాజా, టీ మురళి, కార్మికులు శేషయ్య పాల్గొన్నారు.

గూడూరు అభివృద్ధికి సహకరించండి : ఎంఎల్ఏ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణను శనివారం గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రికి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియచేశారు. గూడూరు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

'స్మార్ట్' పనులు పూర్తవ్వకపోతే చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తిరుపతి నగరంలో పనులు చేపట్టిన కాంట్రాక్ట్ ఏజెన్సీ నిర్వాహకులతో, ఇంజనీరింగ్ అధికారులతో శనివారం కమిషనర్ అదితి సింగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన కార్పొరేషన్ భవన నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, సకాలంలో పనులు పూర్తికి కషి చేయాలన్నారు. కచ్చపి వద్ద ఏర్పాటు చేయబోవు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులపై స్పందిస్తూ ఇప్పటికే ఆలస్యమైన విషయాన్ని ప్రస్థావిస్తూ ఇకపై ఆలస్యం తగదని, పనులు వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా మల్టి లెవల్ కార్ పార్కింగ్ పనులు, శ్రీనివాససేతు కింది భాగాల్లో



చేయాల్సిన ఏర్పాట్లు, వినాయకసాగర్ పెండింగ్ పనులు, మురికినీటి శుద్ధి నిర్వాహణ పనులు, ఇతర పనుల స్థితి గతులపై చర్చించి పనుల వేగవంతానికి కాంట్రాక్టర్లు పని చేయాలని, నిర్మాణాల పనులపై అధికారులు దష్టి సారించి నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ఎప్పటికప్పుడు జరుగుతున్న పనుల వివరాలను తనకు నివేదించాలని కోరారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, స్మార్ట్ సిటి జనరల్ మేనేజర్ చంద్రమౌళి, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈలు విజయకుమార్ రెడ్డి, మహేష్, ఏయికాం సంస్థ ప్రతినిధి భాలాజీ, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి పాల్గొన్నారు.

టిటిడిలో అ'ధర్మ'పాలన అంతం

తిరుపతి సిటీ : టీటీడీలో అర్హత లేకపోయినా "సకల శాఖల" అధికారిగా,ఫుల్ అడిషనల్ చార్జ్ ఈవోగా పెత్తనం చెలాయించిన ధర్మారెడ్డిని తొలగించి సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావుని ఎన్డిఏ ప్రభుత్వం ఈఓ గా నియమించడం శ్రీవారి భక్తుల విజయంగా భావిస్తున్నాం అని రాయలసీమ పోరాట కమిటీ కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ తిరుమల నుంచే ప్రక్షాళన ప్రారంభిస్తామని చెప్పిన చంద్రబాబు 24 గంటలలో ధర్మారెడ్డిని ఎఫ్ఎసి ఈఓ నుంచి రివర్షన్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ధర్మారెడ్డి కి ఇచ్చిన క్యాజువల్ లీవ్ మెమోలో రాష్ట్రం విడిచి వెళ్లొద్దు అని స్పష్టంగా చెప్పడం చూస్తే ఓ ముద్దాయికి కోర్టు "కండిషన్ బెయిల్" ఇచ్చి రాష్ట్రం విడిచి పోవద్దు అని చెప్పినట్లు ఉందని, ఇంతకన్నా అవమానం ఏ అధికారికీ లేదు. పార్వేటి మండపాన్ని ఎవరి అనుమతితో కూల్చారో, బాధ్యులైన ధర్మారెడ్డికి నోటీసులు ఇవ్వాలన్నారు.

18న హథీరాం బావాజీ జయంతోత్సవాలు

తిరుపతి టౌన్ : తిరుపతి నగరంలో శ్రీహథీ రామ్ బావాజీ 595 వ జయంతి ఉత్సవాలు ఈ నెల 18వ తేదీ ఉదయం 8 గంటలకు హథిరాం బావాజీ విగ్రహం ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరుగుతుందని ఆలయ ధర్మకర్త, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు భూక్య శివ నాయక్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.

స్విమ్స్‌లో రాష్ట్రస్థాయి వార్షిక సదస్సు


ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో జూన్ 14, 15 తేదీల్లో శ్రీ పద్మావతి వైద్య కళాశాల లెక్చరర్ గ్యాలరీ -1లో రాష్ట్రస్థాయి నాలుగో వార్షిక సదస్సు రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాల నుంచి సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు, 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి చైర్మన్ డాక్టర్ క్రిష్ణ సింహారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎమర్జన్సీ మెడికల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రకాష్‌బాబు, డాక్టర్ రోహిత్‌గుప్తా పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మోహన్ బర్త్‌డే వేడుకలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి మాజీ శాసనసభ్యులు అంతరాజి మోహన్ స్వగహంలో ఆయన జన్మదిన వేడుకలను రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాకప్పి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ మోహన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎంతోమందికి ఉపాది కల్పించారని, పేదలకు తనవంతు సహాయం చేసేవారన్నారు. నాయకులు బెల్లంకొండ సురేష్, చేరుకుల నీలాద్రి, ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



క్యాబినెట్‌లో జిల్లాకు నో'ఛాన్స్'

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

విభజన ఆంధ్రప్రదేశ్‌లో మూడో ప్రభుత్వం కొలువుదీరింది. రెండోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి జిల్లాకు చెందిన నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టారు. క్యాబినెట్‌లో ఉమ్మడి జిల్లాలో ఒకరంటే ఒక్కరికీ అవకాశం దక్కలేదు. గత ప్రభుత్వంలోని ఆనవాళ్లను మార్చి, బాబు మార్కును చూపేందుకు టిడిపి కూటమి టిటిడి నుంచే ప్రక్షాళన మొదలెట్టడం గమనార్హం. ఇందులో భాగంగానే ఈవో ఎవి ధర్మారెడ్డిని ఉన్నపళంగా మార్పు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రక్షాళన ఎక్కడికి 'ఎండ్' అవుతుందో వేచి చూడాల్సిందే.

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి, తిరుపతి జిల్లాలో సైతం టిడిపి కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. అందరు అనుకున్నట్లే చిత్తూరు జిల్లాకు చెందిన కుప్పం ఎంఎల్ఏ నారా చంద్రబాబునాయుడే శాసనసభ కూటమి పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నాలుగోసారి, విభజన ఆంధ్రప్రదేశ్‌కు రెండోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతులు చేపట్టారు. తనతో పాటు జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో కలిపి మరో 24 మందికి క్యాబినెట్‌లో చోటు కల్పించారు. కానీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 13 మంది ఎంఎల్ఏలలో ఒక్కరంటే ఒకరికి కూడా చోటు దక్కలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కుప్పం నుంచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాద్యతులు చేపట్టడంతో ఆ జిల్లా నుంచి ఒకరు క్యాబినెట్‌లో ఉన్నా, తిరుపతి జిల్లా నుంచి ఒకరికి కూడా చాన్స్ ఇవ్వలేదు. చిత్తూరు జిల్లా నుంచి సీనియర్ ఎంఎల్ఏ, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డికి ఖచ్చితంగా మంత్రి పదవి వస్తుందని, కొత్తగా ఎన్నికైన వారిలో పూతలపట్టు ఎంఎల్ఏ కలికిరి మురళీమోహన్‌కు సీనియర్ జర్నలిస్టు అనుభవంతో, చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తినాని వీరిలో ఎవ్వరికో ఒకరికి అవకాశం వస్తుందని, తిరుపతి జిల్లా నుంచి టిడిపి సీనియర్ నాయకులు వెంకటగిరి నుంచి ఎన్నికైన రామకృష్ణకు, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు, శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల సుదీర్‌కు అవకాశం దక్కుతుందని భావించారు. తిరుపతి నుంచి ఎన్నికైన జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తనకు మంత్రి పదవి దక్కుతుందని ఆశపడ్డారు. పైగా జనసేన కోటాలో సీమ నుంచి తనకు అవకాశం వస్తుందని భావించి, తీవ్రప్రయత్నాలు చేశారు. కానీ ఆయనకు కూడా చుక్కెదురైంది. జిల్లా నుంచి తాను ముఖ్యమంత్రిగా ఉండగా మరెక్కరికి ఎందుకు అనుకున్నారో, రెండోసారి మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇద్దామని భావించాడేమో ఉమ్మడి జిల్లాలో ఎవ్వరికి క్యాబినెట్ అవకాశం దక్కలేదు.

మంచు లక్ష్మి దాతృత్వం



మోహన్‌బాబు సొంత గ్రామంలో మంచు లక్ష్మి, ఎంఎల్ఏ బొజ్జల సుధీర్

ప్రజాశక్తి - ఏర్పేడు

ఏర్పేడు మండలంలోని మోహన్ బాబు సొంత గ్రామం మోదుగులపాలెంలో మంచు లక్ష్మీ 'టీచ్ ఫర్ చేంజ్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ స్కూల్ నందు ఆన్లైన్ క్లాస్ కోసం స్క్రీన్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. బొజ్జల సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ మంచు లక్ష్మీ తాను 24 సంవత్సరాల నుండి స్నేహితులమనీ, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి పేద విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు.

బక్రీద్ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: బక్రీద్ పండుగకు అవసరమైన ఏర్పాట్లు వడివడిగా సాగుతున్నాయి. సోమవారం పండుగకు అన్ని ఏర్పాట్లు మున్సిపల్టీ చేస్తోంది. యూనివర్సిటీ సమీపంలోని ఈద్గా మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. ముస్లిం నాయకులు మహబూబ్ బాషా, రఫీ, హరున్ బాషా, అలీ బాషా, జనసేన నాయకులు అబ్బులు, ముస్లిం జేఏసి చైర్మన్ ముర్తజా తదితరులు పనుల తీరును వివరించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మరోవైపు ఈద్గా మైదాన స్థలం రైల్వే శాఖలో ఉన్నందు వల్ల ఎదురయ్యే ఇబ్బందిని ఎమ్మెల్యే దృష్టికి నాయకులు తీసుకెళ్లారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు దృష్టికి ఈద్గా స్థల వివాదాన్ని తీసుకెళ్లి కేంద్రంతో చర్చించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

సదాశివేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక శ్రీ కామాక్షి అంబిక సదాశివేశ్వర స్వామి ఆలయ పరకామణి హుండీ లెక్కింపు ఆలయ తనిఖీ అధికారి సుమన ప్రియ, ఆలయ ఈవో గాలి జీవరత్నం నాయుడు, మండల అర్చకులు, ఎస్‌ఐ రామయ్య పర్యవేక్షణలో శనివారం లెక్కించారు. హుండీ ద్వారా రూ.3.41415 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో విశ్వ రాయల్, గ్రామ కమిటీ చైర్మన్, మురళీకృష్ణ, దాము, జీవాలు, అయ్యప్ప, నాగరాజు, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళలపై ప్రజలు అభిరుచి పెంచుకోవాలి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: కళలపై ప్రజలు అభిరుచి పెంచుకోవాలని ప్రతాప్ స్వామిజీ పేర్కొన్నారు. రామచంద్రాపురం మండలంలోని వడ్లి కాలువలో శనివారం కోలాటం నృత్యోత్సవ గజ్జె పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రతాప్ స్వామిజీ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చేసిన కోలాటం అందరినీ ఆకట్టు కుంది. అనంతరం శిక్షణ పొందిన 26 మందికి ఏవీర్ సేవా ఫౌండేషన్ ద్వారా వస్త్రాలు అందించారు. చాలా మందికి కళల పట్ల అభిరుచి ఉన్నా వాటిని పూర్తి చేయలేకపోతున్నారన్నారు. భజనలు, కళలను ప్రోత్సహించేలా తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కళాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు 'గల్లా' ఆశీస్సులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డి మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, గల్లా రామచంద్రనాయుడు ఆశీర్వాదం తీసుకున్నారు. దిగువమాగంలోని మాజీ మంత్రి గల్లా అరుణకుమారి స్వగృహంలో వారిని కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో దంపతులను ఘనంగా సత్కరించారు. వెనుకబడిన నియోజకవర్గ అభివృద్ధిని గాడిలో పెట్టడానికి గల్లా అరుణకుమారి సూచనలు, సలహాలు ఎమ్మెల్యే పులివర్తి నాని తీసుకున్నారు. అన్ని విధాలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. పులివర్తి నానిని గల్లా అరుణ కుమారి అభినందించారు.

పార్టీలకు అతీతంగా ఉండాలి: జనసేన

ప్రజాశక్తి - బాలాయపల్లి : ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీలకు అతీతంగా జనసేన నాయకులు ఉండాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గూడూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల వెంకటరమణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జనసేన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అందరికీ అందుబాటులో ఉంటూ పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షుడు మురళి, జనసేన గురునాథం, రూపేష్ , వినోద్ , మురళి, మోరా రాజశేఖర్, పేర్నేటి శ్రీను, పల్లపాటి శ్రీను,సూర్య ,నిరంజన్, ఉప్పు , శేఖర్, గుర్రప్ప గోపాల్, సుమన్, గురుస్వామి, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

ఏపీ హంస పుత్తూరు తాలూకా యూనిట్ ఎన్నిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఏపీ హంస, (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) పుత్తూరు తాలూకా సర్వసభ్య సమావేశం, కమిటీ ఎన్నికలు ఏపీ హంస ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ హంస జిల్లా అధ్యక్షు లు రాజు మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యాన్ని కాపాడుతూ , పేద ప్రజలకు మెరు గైన వైద్యసేవలు అందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల పక్షాన గత దశాబ్ద కాలంగా అలుపెరుగని సేవలు చేస్తున్న ఏకైక సంఘం హంస మాత్రమేనని అన్నారు. వైద్య ఉద్యోగులకు అండగా ఏపీ హంస రాష్ట్ర, జిల్లా, తాలూకా కార్య వర్గా లు ఉద్యోగులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

జేఎల్‌ల సమస్యలు పరిష్కరించండి..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్రంలోని జూనియర్ లెక్చరర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆంధ్ర రాష్ట్ర జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ నాయకులు శనివారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జికి వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో 3600 మంది జూనియర్ లెక్చరర్లు ఉన్నారని, పర్మినెంట్ చేస్తామని గత ప్రభుత్వం జీవో ఇచ్చినా అమలు చేయలేదని వాపోయారు. తమ సమస్యను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకె వెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి వారికి అండగా ఉంటామని వినుత కోటా హామీ ఇచ్చారు.



సినీ నటుడు సుమన్‌తో వెంకటేశ్వర జూనియర్ కళాశాల సిబ్బంది, తదితరులు

ఎస్‌వి జూనియర్ కళాశాలను సందర్శించిన సుమన్

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రముఖ సినీ నటుడు సుమన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలను శనివారం సందర్శించారు. ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధించినందుకు, కళాశాల ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబును, అధ్యాపకులను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం ప్రవేశాల నిమిత్తం విచ్చేసిన విద్యార్థులతోను, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ టిటిడి కళాశాలల్లో విద్యనభ్యసించడం అదృష్టమని, క్రమశిక్షణతో నడుస్తున్న ఈ కళాశాలలో ప్రవేశం లభించడం మహాభాగ్యమని, దీన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సుమన్‌ని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రియదర్శన్ బాబు సన్మానించారు.

సాయి తేజ్‌ని కలిసిన చక్రధర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టాలీవుడ్ యంగ్ హీరో, మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడు సాయి ధరం తేజ్ ను జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సాయి ధరంతేజ్ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం శనివారం వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఆయనను చక్రధర్ కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా జనసేనాని పవన్ ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసుల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఈనెల 29వ తేదీ నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో రాజీకి లోబడిన క్రిమినల్ కేసుల పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం కోర్టు ఆవరణలో పోలీస్ శాఖతో న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సమీక్ష మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. పుత్తూరు, నారాయణవనం, వడమాలపేట, కార్వేటినగరం, వెదురుకుప్పం, ఎస్‌ఆర్ పురం, ఆర్‌సీ పురం, పోలీస్ స్టేషన్లలో కేసుల వివరాలు పర్యవేక్షించి అధికారులతో కేసు వివరాలను సమీక్షించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి జానకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి గోపాలకృష్ణ, పోలీస్ సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు, సీఐలు ఓబులేసు, భాస్కర్ నాయక్, కార్వేటి నగర్ ఎస్‌ఐ సురేష్, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: స్థానిక కోర్టు ఆవరణలో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల కేసులను అర్హమైనవి సత్వరమే పరిష్కరించుకునే అవకాశం లోక్ అదాలత్ కల్పిస్తుందని జడ్జి తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు కక్షిదారులను చైతన్య పరిచి వివిధాల లోక్ అదాలత్ లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వర్సిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహకారం మరువలేనిది

-విసి ఆచార్య దేవూరి భారతి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యంగా అకాడమిక్ పరంగా కావచ్చు, ఇతర అంశాలలో రాష్ట్రంలో వర్సిటీ ఉన్నత స్థానంలో నిలవడానికి ప్రతి ఒక్కరి సహకారం మరువలేనిదని వర్సిటీ ఉపకులపతి ఆచార్య దేవూరి భారతి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య దేవూరి భారతి ఒక సంవత్సరం పదవీ కాలాన్ని సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసుకున్న సందర్భంగా యూనివర్సిటీ అధ్యాపకులు, బోధేనేతర సిబ్బంది ఉపకులపతిని పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య డి.భారతి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకైక మహిళా విశ్వవిద్యాలయమైన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి ఉప కుల పతిగా ఒక సంవత్సర కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు సంతృప్తిగా ఉందని ఆమె పేర్కొన్నారు. వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో పలు కార్యక్రమాలు, అభివృద్ధి పనులు సమర్ధవంతంగా చేశామని తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమైందన్నారు. వర్సిటీ అభివృద్ధి లో ముఖ్యంగా అనేక జాతీయ స్థాయి పథకాలు, ప్రాజెక్టు వర్సిటీకి తీసుకొచ్చామన్నారు. వాటిలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు, పీఎం ఉషా పథకం కింద యూనివర్సిటీకి 100 కోట్లు మంజూరు, మెరుగైన విద్య కోసం, అంతర్జాతీయ విద్య సంస్థలతో అవగాహన ఒప్పందాలు, సౌజోన్ వాలీబాల్ టోర్న మెంట్ నిర్వహణ, జర్మనీలోని వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు యూనివర్సిటీలో పర్యటించి పరస్పర సహకారం, అభివృద్ధి రూపకల్పన, థాయిలాండ్ లోని బ్యాంకాక్ ఏషియా పెసిఫిక్ ట్రైనింగ్ సెంటర్ లాంచ్ ప్రోగ్రాం లు విజయ వంతంగా నిర్వహించామన్నారు. వివిధ జాతీయ, అంతర్జా తీయ సంస్థల ద్వారా అనేక విధాలైన నిధులు, వచ్చే ఆగస్ట్ నెలలో 13 దేశాల ప్రతినిధులు ఏషియన్ పెసిఫిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మహిళా యూనివర్సిటీలో నిర్వహిస్తామని తెలిపారు. అంతర్జా తీయ సదస్సులు, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లు నిర్వహణ వర్సిటీకి మైలురాయి అన్నారు. భవిష్యత్తు లో వర్సిటీని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్ల డానికి జాతీయ స్థాయిలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పేరును, ఖ్యాతిని నిలబెటు కోవడానికి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ప్రతి ఒక్కరి సహాయ, సహకారాలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



విసిని అభినందిస్తున్న యూనివర్సిటీ సిబ్బంది

అసాంఘిక కార్యకలాపాల నివారణకు నిఘా అవసరం

స్పెషల్ బ్రాంచ్ పోలీసుల సమీక్షలో ఎస్‌పి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ప్రతిరోజూ అసాంఘిక కార్యకలాపాల నివారణకు నిఘా వేసి అడ్డుకోవాలని , ఇందుకు టాస్కులు వేయాలన్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, బైండోవర్ చేసిన వారిపై నిరంతర నిఘా పెట్టాలని, వారు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉంటే, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఎస్పి హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. తమ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు సమాచారాన్ని సేకరించి అప్రమత్తంగా వుండాలని జిల్లా స్పెషల్ బ్రాంచ్‌తో ఎస్పి హర్షవర్ధన్ రాజు శనివారం సమీక్షించారు. స్థానిక పోలీసు అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్పెషల్ బ్రాంచ్ వాళ్లు నిత్యం మారుతున్న సరికొత్త ఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకుని, నైపుణ్యాన్ని పెంచుకుంటూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిర్దేశిత ప్రాంతాల నైసర్గిక స్వరూపం గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉన్నప్పుడే క్షేత్రస్థాయిలో సులభంగా పనిచేసే మెరుగైన ఫలితాలను సాధించవచ్చునని తెలిపారు. క్షేత్ర స్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారాన్ని పై అధికారులకు తెలపాలన్నారు. ప్రతిరోజూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు టాస్క్‌లు చేయాలన్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, బైండోవర్ చేసిన వారిపై నిరంతర నిఘా పెట్టాలని, వారు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉంటే, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. తమ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు సమాచారాన్ని సేకరించి అప్రమత్తంగా ఉంటూ నిత్యం పై అధికారులకు తెలపాలన్నారు. జాబ్ వెరిఫికేషన్, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, పిటీషన్ ఎంక్వయిరీలను చిత్తశుద్ధితో వ్యవహరించి సకాలంలో పూర్తి చేయాని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి విమల కుమారి, ఎస్‌బి డిఎస్పి వెంకటాద్రి, సీఐ విశ్వనాథ్ చౌదరి, ఎస్ఐపై ప్రదీప్ రెడ్డి, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులతో సమీక్షిస్తున్న ఎస్పి హర్షవర్ధన్‌రాజు

చెరువు కాలువ పూడికతీత తీయండి..

తహశీల్దారుకి రైతుల వినతి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలంలోని రావులపాడు చెరువుకు నీళ్లు వచ్చే కాలువ పూడిపోయిం దని, వెంటనే పూడికతీత తీయాలని ఆ గ్రామ రైతులు తహశీల్దారుకి శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ స్వరముఖి నది నుండి చెంబేడు చెరువుకు వెళ్లే కాలువ తెలుగు గంగ నీరుతో అనుసంధానమై తమ రావులపాడు చెరువుకు నీరు వచ్చే కాలువ 71 జాతీయ రహదారి పనుల వల్ల మట్టితో పూడిపోయిందని, వర్షపు నీరు వచ్చి చెరువు నిండక వరి సాగుకు, నీటి ఎద్దడి ఎక్కువై తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. మండల రెవెన్యూ అధికారులు చొరవ చూసి తమ కాలువ పూడిక తీతను తీయించి సుమారు 220 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వినతిపత్రం అందించామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో కెవి నాయుడు, రమేష్ నాయుడు, మహేష్ నాయుడు, పి రవి, డిసుధీర్ పాల్గొన్నారు.



తహశీల్దారుకి వినతిపత్రం అందిస్తున్న రైతులు

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. వడమాల పేటలో బాలల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, ఇతర సామగ్రి కిట్స్‌ను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సమాజంలోఉపాధ్యాయులు కీలకమైన పాత్ర పోషిస్తారని, డాక్టర్లు, ఇంజనీర్లు, నాయకులను తయారు చేయగల సమర్థులని తెలిపారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడు, సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. భావితరాలకు మేలు చేసే దిశగానే విద్యా వ్యవస్థల మార్పుల కోసం లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని తెలిపారు. లోకేష్ బాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు అంటే క్వాలిటీకి మారు పేరుగా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు జానా వెంకటయ్య, ధనుంజయ నాయుడు, ప్రధాన కార్యదర్శి హైమావతి, చిత్తూరు పార్లమెంటరీ మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, జెడ్‌పిటీసి మురళీధర్ రెడ్డి, ఎస్‌బిఆర్ పురం సర్పంచ్ మణి రాజు, ఎంపీపీ, టిడిపి నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

ఉద్యానవన పంటలపై దృష్టి సారించండి

- శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): రైతులు ఉద్యానవన పంటలైన చీని, నిమ్మ పంటలు పండించ డానికి రైతులు ముందుకు రావాలని చీనీ నిమ్మ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , కవిత, ముకుంద లక్ష్మి పిలుపు నిచ్చారు. శనివారం చీని, నిమ్మ పరిశోధనా సంస్థ (పేరూరు) తిరుపతి వారి ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ సహకారంతో 'మన గ్రామం మన విశ్వవిద్యాలయం' కార్యక్రమం దోర్నకంబాల, గంగుడి పల్లి గ్రామాలలో క్షేత్ర స్థాయిలో నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి పంటకు బదులుగా చీని, నిమ్మ, ఉసిరి, జామ వంటి ఉద్యాన పంటల పైన రైతులు ఆసక్తి చూపాలని ఈ పంటలు చంద్రగిరి మండల వాతావరణానికి అనుకూలమైనవని చీని, నిమ్మ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కవిత, ముకుంద లక్ష్మి తెలిపారు. చీని తోట లలో వేరు కుళ్ళ నివారణకు కార్బెండజిం 2 గ్రాము లు లీటరు నీటికి కలిపి మొదలు దగ్గర వేరు వ్యవస్థ తడిచేలా ఐదు రోజుల వ్యవధిలో మూడు సార్లు 25 లీటర్ల మందు నీరు భూమిలో పోయాలని తెలి పారు. చీని కాయలు ఉసిరి కాయ పరిమా ణంలో ఉన్నపుడు మంగు నల్లి నివారణకు ప్రోపార్గెట్ 2 మిల్లీ లీటర్లు లేదా స్పైరోమెసిఫిన్ 0.8 మిల్లీలు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. బత్తాయి, ఉసిరి, అవకాడో, జామ తోటల పెంపకానికి రైతులు ఆసక్తి చూపాలని ఉద్యాన శాఖ ద్వారా పంటల పెంపకానికి రాయితీలు ఇస్తారని చంద్రగిరి మండల అధికారి ఎస్ శైలజ తెలిపారు.



రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కార్పొరేట్‌కి ధీటుగా విద్యా బోధన: హెచ్‌ఎం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్:

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యా బోధన నేర్పుతున్నట్లు ఏర్పేడు మండలం మన్నసముద్రం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పేర్కొన్నారు. బిఎన్ కండ్రిగ మండలంలో ఎస్‌జిటిగా పనిచేస్తున్న గుమ్మడి మురళీ వారి పిల్లలను శనివారం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించడం చాలా గొప్ప విషయమని, అందరికీ ఆదర్శం అన్నారు. గుమ్మడి మురళీ ఎస్‌జిటిగా బిఎన్ కండ్రిగ మండ లంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ వారి పిల్లలను మన్నసముద్రం పాఠశాలలో చేర్పించారని, అనుభవజ్ఞులు, అంకిత భావంతో విద్యార్థులను ఉత్తేజ పరచే అద్భుతమైన అవకాశం ఒక్క ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుందన్నారు. విద్యార్థు లకు అన్ని రకాల సదుపా యాలతో తరగతి గదులు కలిగి ఆహ్లాదక రమైన వాతావరణం ఉంటుందన్నారు. ఇంగ్లీష్ మాధ్యమంలో బోధిస్తూ కార్పొరేట్ కి ధీటుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చాలని కోరారు.



తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్న ప్రభుత్వ స్కూలు ఉపాధ్యాయుడు

ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆరోగ్యంపై అశ్రద్ధ వహించ వద్దని రాస్ పీవో అన్నారు. రాస్, టాటా ట్రస్ట్, చదలవాడ తేజ డెంటల్ కాలేజీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బాబూ అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు పొందారు. ఉరుకుల పరుగుల జీవితంలో పని ఒత్తిడి కారణంగా ఎంతోమంది తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తున్నారని వెంకటేష్ ఆవేద వ్యక్తం చేశారు. మనం బాగుంటే కుటుంబ ఉంటుందన్న నినాదంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రంలో టాటా ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు, మెహతాజ్, అర్చన, మహేంద్ర బృందం, చదలవాడ తేజ డెంటల్ కాలేజీ డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

యువకుడు హత్య

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన శుక్రవారం అర్ధరాత్రి తిరుపతిలో చోటు చేసుకుంది. అలిపిరి పోలీసుల కథనం మేరకు.. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ లోని ఓ ఆయిల్ షాపు వద్ద శుక్రవారం రాత్రి ఇద్దరు యువకులు పుల్లుగా మద్యం తాగి గొడవ పడ్డారు. వివాదం ముదిరి మద్యం మత్తులో శుక్రవారం రాత్రి రెండు గంటల వరకు ఘర్షణ పడ్డారు. అందులో ఓ యువకుడు మరో యువకుడు గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. చుట్టుపక్కల వాళ్లు గమనించి కేకలు వేయడంతో ఆ వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో సొమ్మసిల్లిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, హత్య తీరును పరిశీలించారు. మృతుడు ముంగిలి పట్టుకు చెందిన మాదం ప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న ఈస్ట్ డిఎస్పి రవి మనోహరాచారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని తిరుపతి రుయా మార్చురీకి తరలించారు. హత్యకు పాల్పడ్డ నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ముమ్మర గాలింపు చేపట్టారు. కొంతమంది అనుమానిత యువకులను అదుపులో తీసుకొని విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మంత్రి నారాయణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: నారాయణ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, రాష్ట్ర పురపాలక శాఖమంత్రి పొంగూరు నారాయణ జన్మదిన వేడుకలను నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ఎమ్మార్ పల్లి న్యూబాలాజీ కాలనీలోని నారాయణ విద్యాసంస్థల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ఆ సంస్థ డిజిఎం కొండలరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో వంద మందికి పైగా నారాయణ ఉద్యోగులు రక్తదానం చేశారు. అక్షయా క్షేత్రం వద్ద దాదాపు ఐదు వందల మంది అనాథ బాలలకు, రుయా ఆసుపత్రి వెలుపల మరో ఐదు వందల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లా డుతూ నారాయణ విద్యాసంస్థల అధినేత నారాయణ లక్షలాది మంది విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తు న్నారన్నారు. నారాయణ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పలు పాఠశాలలను ఎంఇవో ముని సుబ్రహ్మణ్యం శనివారం తనిఖీ చేశారు. మొదట గాజుల పెళ్లూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్య గురించి, మౌలిక వసతుల కల్పనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యటించి విద్యార్థులు చదువు ఏ స్థాయిలో ఉందో విద్యార్థిని విద్యార్థులు ఒక్కొరిని అడిగి తెలుసుకున్నారు. వారి హోంవర్క్‌ను పరిశీలించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు రోజువారి హోంవర్క్ ఇచ్చి ఉదయం పాఠశాలకు వచ్చేటప్పుడు కచ్చితంగా పూర్తి చేసుకుని రావాలని ఇందుకు తల్లిదండ్రులే బాధ్యత వహించా లన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలో మాత్రమే క్రమ శిక్షణతో కూడిన చదువును నేర్పిస్తారని మిగిలిన సమయంలో విద్యార్థిని విద్యార్థుల చదువు విషయం తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. అనంతరం బుచ్చి నాయుడు కండ్రిగ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు విద్యాకానుకను త్వరలో అందిస్తారన్నారు. స్వయంగా భోంచేసి నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు రమణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బట్టి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తెలంగాణ హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండా కాశీ ఆధ్వర్యంలో 108 మంది బ్రాహ్మణ దంపతులచే ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. అనంతరం మల్లు బట్టి విక్రమార్క దంపతుల చేతుల మీదుగా 108 మంది బ్రాహ్మణ దంపతులకు పట్టు వస్త్రాలు బహూ కరించారు. భారీ అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా కొండా కాశీ మాట్లా డుతూ భవిష్యత్ లో ఆయన మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంపత్ , కార్తిక్ రెడ్డి , రోహన్ , రాజేంద్ర , రవి రోహన్ యాదవ్ పాల్గొన్నారు.

రోజుకు రూ.300 కూలి: డ్వామా పీడీ

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : ఉపాధి కూలీలకు రోజుకు 3 వందల రూపాయలు కూలి లభిస్తుందని తిరుపతి జిల్లా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. వెంకటగిరి మండలంలోని చిన్నన్నపేటలో ఉపాధి పనులను పిడి శ్రీనివాస్ ప్రసాద్ శనివారం పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులకు రోజువారి కూలి 300 రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుందని, కూలీలు ఎనర్జీఎస్ సిబ్బంది ఇచ్చే కొలతలు ప్రకారంగా పనులు చేసి రోజుకు 300 రూపాయలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ రికార్డ్స్ లను పీడీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో దీప, ఈసీ మునిశేఖర్, టి ఏ బుజ్జయ్య, ఎఫ్ ఎ కేశవ రత్నం పాల్గొన్నారు.

త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ అన్న క్యాంటీన్ భవనాన్ని శనివారం పోలిశెట్టి గుంట(గుంటకట్ట) వద్ద పరిశీలించారు. పేదలందరికీ ఐదు రూపాయలు తోనే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రాత్రి భోజనం పథకాన్ని తమ ప్రభుత్వంలో పెట్టేవారమని ఈ వైసీపీ పాలనలో వాటినిఅన్యాయంగా మూసివేయడం దారుణం అన్నారు. ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారని త్వరలో పునః ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం పోలిశెట్టి గుంట కట్టను గత ప్రభుత్వం ప్రభుత్వ నిధులతో చేసిన పనులను పరిశీలించి పనులలో నాణ్యత లేక అవినీతికి పాల్పడినట్లు గుర్తించి నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమానికి ఎంత నిధులు ప్రభుత్వంనుండి వచ్చాయో ఎంత ఖర్చు చేశారో పూర్తి వివరాలను మున్సిపల్ కమిషనర్ ద్వారా స్వీకరించి అవినీతిని బహిర్గతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బీరం రాజేశ్వరరావు, మంకు ఆనంద్, మురుగ, మధు నాయుడు, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

అందరికీ విద్య ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అందరికీ నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం పలు ప్రభు త్వ ఉన్నత పాఠశాలల్లో ఆయ న ముఖ్య అతిథిగా హాజరై విద్యా ర్థులకు పాఠ్యపుస్తకాలను అందించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలు ఏర్పరచుకొని చదవా లని, ఆ లక్ష్యం నెరవేర్చే బాధ్యత ప్రభుత్వం చూసుకుంటుందని తెలి పా రు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR.
O.S. No. 211/2023.

BETWEEN:-
B. Doraswamy Reddy and others ...**Plaintiffs.**
AND:-
R. Chandrasekhar Naidu and others ...**Defendants.**

SUMMONS TO DEFENDANT No.5

Defendant No.5:-
Gutha Rajendra Naidu, S/o Late G. Gangi Naidu, Hindu, aged about 47 years, Ex Army, Kothacherlopalli village. Pudipatla post, Tiruathi Rural Mandal, Thirupathi Dist. Cell No: 8239707144. ...**Defendant**

Please take summons that, the above case was filed by the plaintiffs as against you and some others for permanent injunction in the above court and the same is posted on: 23.07.2024. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg. date: 23.07.2024

G. Raja Reddy, B.Com, LL.B.
P. Kumarvel, B.com, LL.B.,
Advocates Puttur.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S No.108/2018

Between:
Somavarapu Jaya Prakasam Naidu ...**Plaintiff**
And:
Jajala Muni Chandraiah ...**Defendant**
To
Jajala Munichandraiah, S/o. Nadamuni Chetti, D.No.7-647, RTC Bus Stand Road, Srikalahasti Town, Tirupati.

SUIT SUMMANCE

పై నెంబరు దావాలో ప్రోనోటు బాండు బాపత్తు గాను దావా సమను నిమిత్తం వాయిదా 18.06.2024వ తేదీన యున్నది. కావున ప్రతివాది పై తెలిపిన తేది ఉదయం 10:30ని॥ లకు పై కోర్టులో వ్యక్తిగతంగా గాని లేదా లాయర్ ద్వారా గాని ఆక్షేపణలు ఉన్న యెడల తెలపవలయును. లేనిచో పై కోర్టువారు ప్రతివాదిని పరోక్షముగా నిర్ణయం తీసుకొనబడును.
వాయిదా తేది 18.06.2024.

ఇ.సత్యనారాయణ, B.Sc., B.L.,
Advocate for Plaintiff

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE::TIRUPATI
I. A. NO.96 of 2021
O.S.No. 14 of 2018

Between:
P. Yugandhar Reddy ...**Petitioner/Plaintiff**
V/s
S. Mahesh, (C.Mahesh) ...**Respondent/Defendant**

ప్రతివాదికి సమన్లు మరియు నోటీసులు

To
C.Mahesh, S/o. Late Chitteti Sriramulu, D.No.459/C, Jaganathapuram, Doddapuram Street, Tirupati, Tirupati District.

పై దావాలో కనిన పిటిషనర్/మనువుదారుకు సి.మహేష్ అను మీ మీద దావా వేసియున్నారు. సదరుదావా నందు మీ పేరు. సి.మహేష్ బదులు యస్.మహేష్‌గా వ్రాసియున్నారు. సదరు యస్.మహేష్ పేరును సి.మహేష్ పేరుగా వ్రాయుటకు గాను వేసిన పిటిషన్ నందు మీ హాజరునిమిత్తము 20.06.2024 ఉదయం 10:30 ని॥లకు వున్నది. ఆ రోజున మీరుకానీ మీ తరపున వకీలుకానీ హాజరై మీ అభ్యంతరములు తెలియ చేయవలయును. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

C. VIJAY KUMAR
Advocate, Tirupati

CHIEF JUDGE, COURT OF SMALL CAUSES BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT CHENNAI
M.C.O.P.No. 4641 of 2023

1).Thoti Banu & 2 others .....**Petitioners**
-Versus-.
1).Gandavaram Ramachandra Reddy & 4 others. .....**Respondents**

To,
Gandavaram Ramachandra Reddy,
S/o. Sreenivasulu Reddy,
No: 516/46, SDK Nagar, Srikalahasti, now, Tirupathi District, Andhra Pradesh - PIN - 517 644.

Take notice that the Motor accident compensation case M.C.O.P. 4641 of 2023 filed by the petitioners Thoti Banu & 2 others against you, your vehicle's insurance company and 3 other persons is posted for your appearance on 05-08-2024 at 10.30 A.M., in the Chief Court of Small Causes, Chennai, and you have to appear either in person or by your advocate to defend the case, failing which the matter will heard and decided against you as exparte

M/s. N.MANOHARAN,
Counsel for Petitioners.

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE; TIRUPATI
G.O.P.No.155/2024

1.G.Srinivasulu s/o G. Govindaswamy
2. Minor G.Sai sri D/o G.Srinivasulu
Rep.by father/guardian G.Srinivasulu ..Petitioners
Vs
Nil ..Respondent

జనరల్ నోటీసు

రెండవ వాదికి తండ్రి అయిన మొదటి వాది తిరుపతి Xవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో మొదటి వాదిని రెండవ వాది యొక్క సంరక్షణ కర్తగా నియమించి, కొనుగోలుదారు అయిన N.భాస్కర్ పేరిట షెడ్యూల్ దాఖలా ఆస్తికొరకు విక్రయ అగ్రిమెంటును పురస్కరించుకొని రిజిస్టర్డ్ విక్రయ పత్రము వ్రాయించుట కొరకు పైకనిన GOP No. 155/2024 కేసును దాఖలు చేసినారు . సదరు GOP 20.6.2024 తేదీ నాటికి వాయిదా వేయబడినది. ఎవరైనా వ్యక్తులు మొదటి వాదిని రెండవ వాదిని యొక్క సంరక్షణ కర్తగా నియమించి రిజిస్టర్డ్ విక్రయ పత్రము వ్రాయించుటలో ఏదేని ఆక్షేపణ కలిగిన, తమ ఆక్షేపణలను 20.6.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు గౌరవ న్యాయస్థానము ముందు వ్యక్తిగతంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై పొందుపరచగలగారు. లేని పక్షములో గౌరవ న్యాయస్థానము ద్వారా సదరు విషయమును చట్ట ప్రకారము తీర్మా నించబడును

Schedule: Chittoor district - Sri Balaji registration district, puttur sub division, Puttur municipality and mandal No.30,Puttur village accounts Sivasaji nagar ward No.1
S.No. extent - Hectars 138-07 Ac.0.03 cents - 0.012, 138-10 Ac.0.55 cents - 0.222, 138-13 Ac.0.15 cents – 0.061, 138-15 Ac.0.18 cents- 0.073 Total extent of Ac.0.91 cents/ 0.368 hectars in this ac.0.20 cents/ 0.081 hectars in this newly laid house sites in Sivasainagar in between in this plot NO.45 Boundaries **East:** plot No.33, **West:** 20 ft road, **North:** plot No.44, **South:** plot No.46 In this vacant site measuring east-west northern side 47.1 ft; east- west southern side 48.2 ft; north-south 25 ft total 1191.25 sq ft or 132.36 sq.yds

By order of court
M.MOHAN RAJU
ADVOCATE, TIRUPATI